ఆనందమనిపింఛెన్



ఈ ఫొటోలో ఉన్న ఈమే పేరు రావాడ అమ్మన్న. నరసన్నపేట మండలంలోని జమ్ము పంచాయతీ రావాడపేట. వీరిది నిరుపేద కుటుంబం. భర్త, కుమారుడు ఇదివరకే మృతి చెందారు. కోడలు, మనవరాలితో కలిసి జీవిస్తోంది. ఈమేకు వితంతువు పింఛన్ వస్తోంది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఏటా పింఛన్ మొత్తం పెంచడంతో ఆర్థికంగా ఆసరగా ఉంటోంది. ఈమే మనవరాలి చదువుకు కూడా ప్రభుత్వం ఆదుకుంటోంది. ఇంటర్ వరకు అమ్మఒడి ఇచ్చారు. ప్రస్తుతం డిగ్రీ చదువుతుండగా విద్యా దీవెన అందుతోంది.

ఈ ఫొటో ఉన్న వృద్ధురాలిది నరసన్నపేట మండలంలోని బసివలస గ్రామం. ఈమె కుమారుడు రజక వృత్తి చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. వృద్ధాప్యంలో ఉన్న ఈమెకు పింఛన్ అందుతోంది. కుమారుడికి ఏటా రూ.పది వేలు ప్రభుత్వం ఇస్తోంది. మనవరాలి చదువుకు అమ్మఒడి ఇస్తున్నారు. ఈ కుటుంబం చాలా ఆనందంగా ఉంది. సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి జీవితాంతం రుణపడి ఉంటామని సంతోషం వ్యక్తం చేస్తున్నారు.





ప్రస్తుత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో నరసన్నపేటలోని ముద్దాడ వీధిలో ఇంటికి వెళ్లి పింఛన్ అందజేస్తున్న గ్రామ వలంటీర్

- అర్హులందరికీ పింఛన్లు మంజూరు
- వృద్ధులు, వితంతువుల్లో ఆనందం
- నరసన్నపేట నియోజకవర్గంలో 39,522 మందికి లబ్ధి..

నరసన్నపేట: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది నుంచే పింఛన్ల పండగ ప్రారంభమైంది. 60 ఏళ్లు నిండి అర్హత కలిగిన ప్రతిఒక్కరికీ పింఛన్లు మంజూరు చేస్తూ వారి జీవితాల్లో ఆనందాన్ని నింపింది. ప్రతీ పింఛన్‌దారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని తమ సొంత కుమారుడిలా, బందువులా భావించి దీవిస్తున్నారు. ఇచ్చినమాట ప్రకారం వైఎస్సార్ పింఛను కానుక పథకంలో పింఛన్ల మొత్తాన్ని ఏటా పెంచడం, పెంచిన మొత్తం జనవరి నుంచి అమలు చేస్తూ వస్తున్నారు. రూ.2 వేల నుంచి ప్రారంభమైన పింఛన్ ప్రస్తుతం రూ.3 వేలకు చేరింది. వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, మత్స్యకారులు, చేనేత కార్మికులు ఇలా అన్ని వర్గాల పింఛన్‌దారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. టీడీపీ హయాంలో పింఛన్ పొందాలంటే పంచాయతీ కార్యాలయాల వద్ద గంటల తరబడి నిరీక్షించాల్సి వచ్చేది. ప్రస్తుతం ప్రతి నెలా ఒకటో తేదీన ఇంటి వద్దకే వచ్చి పింఛన్ అందించడంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

నరసన్నపేట నియోజకవర్గంలోని పింఛన్ లబ్ధిదారుల వివరాలు	
మండలం	లబ్ధిదారులు
నరసన్నపేట	10,861
పోలాకి	10,310
సారవకోట	8,561
జలుమూరు	9,790



గత టీడీపీ ప్రభుత్వంలో నరసన్నపేట పంచాయతీ కార్యాలయం వద్ద పింఛన్ కోసం వేచి ఉన్న వృద్ధులు

● సంక్షేమ సారథి సీఎం జగన్



జలుమూరు: మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్



హిరమండలం: గొట్ట లక్ష్మీపురంలో పింఛన్లు అందజేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



పాందూరు: ఏఎంసీ కార్యాలయం ప్రాంగణంలో పింఛన్లు పంపిణీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్

అన్నివర్గాల ప్రయోజనమే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సుపరిపాలన అందజేస్తున్నారని నరసన్నపేట, పాతపట్నం ఎమ్మెల్యేలు ధర్మాన కృష్ణదాస్, రెడ్డి శాంతి, ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు. నరసన్నపేట, పాతపట్నం, ఆమదాలవలస నియోజకవర్గాల్లో నూతన పింఛన్లు, పెంచిన పింఛన్లను శనివారం పంపిణీ చేశారు. అర్హతే ప్రామాణికంగా సీఎం జగన్ పింఛన్లను అందజేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమాల్లో అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

- సాక్షి నెట్‌వర్క్



మెళియాపుట్టి: బందపల్లిలో పింఛన్లు పంపిణీ చేసున్న జెడ్పీటీసీ సభ్యుడు గూడ ఎండయ్య

అర్హతే ప్రామాణికం



మర్రిపాడులో సంక్షేమ పథకాల లబ్ధిపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

- నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్
- గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి విశేష స్పందన

సారవకోట: అర్హతే ప్రామాణికంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అందజేస్తున్నారని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. మండలంలోని రామకృష్ణాపురం సచివాలయ పరిధిలోని కె.జె.పురం, కూర్మనాథపురం పంచాయతీల్లోని కె.జె.పురం, కూర్మనాథపురం, మర్రిపాడు, బంజీరుపేట గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. మర్రిపాడులో అంగన్‌వాడీ కేంద్రం నిర్మించాలని ఎమ్మెల్యేను గిరిజనులు కోరారు. ఐటీడీఏ పీఓతో ఎమ్మెల్యే మాట్లాడి భవన నిర్మాణం మంజూరు చేయించారు. బంజీరుపేటలో తాగునీటి సమస్య పరిష్కరించాలని కోరగా.. జల్ జీవన్ మిషన్‌లో రూ.23 లక్షలు మంజూరయ్యాయని, సంక్రాంతి తరువాత పనులు ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే తెలియజేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనం



ఎన్నికైన సంఘ సభ్యులతో రాష్ట్ర కమిటీ నాయకులు

ఎల్.ఎన్.పేట: జిల్లాలో ఉన్న రజకులంతా ఏకం కావాలని రజక చైతన్య సేవా సంస్థ రాష్ట్ర అధ్యక్ష, ఉపాధ్యక్షులు కాకినాడ రామారావు, భవిరి సింహాచలం పిలుపునిచ్చారు. మండలంలోని చిన్నకొల్లివలస పునరావాస కాలనీలోని కమ్యూనిటీ హాల్లో శనివారం మండల స్థాయి రజక ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. 14 మంది సభ్యులతో మండలం నూతన కమిటీని ఎంపిక చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా రజక కులస్తుల సమస్యలను గుర్తించి వాటి సాధనకు ప్రభుత్వాలతో చర్చించి తగిన నిర్ణయాలు తీసుకునేందుకు సమైక్యత ఎంతో అవసరమని రామారావు, సింహాచలం అన్నారు. మండల స్థాయిలో 13 మంది సభ్యులతో కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా కమిటీల ఏర్పాటు ప్రక్రియ పూర్తయిన తరువాత జిల్లా స్థాయిలో భారీ బహిరంగ సభను నిర్వహిస్తామన్నారు. దేశీయ వైద్య సంఘం ఉపాధ్యక్షుడు ఇంజినీర్ మూర్తి, ముఖ్య నాయకులు బవిరిశెట్టి మోహనరావు, ఉప్పాడ పాండురంగారావు, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా కన్వీనర్ నాగపోసి కృష్ణ, సత్తివాడ ధర్మారావు, బొమ్మాలి హరి పాల్గొన్నారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

నరసన్నపేట: బాల్య వివాహాలు చేయడం ద్వారా అనేక సమస్యలు ఉత్పన్నమవుతామని బాలల రక్షణ విభాగం సోషల్ వర్కర్ ఎ.గీత అన్నారు. మండలంలోని బొరిగివలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో విద్యార్థులకు శనివారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బాలికలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌లపై అవగాహన కల్పించారు. మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం ఎస్‌ఐ వెంకటరావు, చైల్డ్ లైన్ ప్రతినిధి మౌనిక, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట



రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

సారవకోట: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలుతోపాటు అభివృద్ధి పనులు చేపడుతోందని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ తెలిపారు. తెంబూరు– టెక్కలి ఆర్ అండ్‌బీ రోడ్డు నుంచి మండలంలోని కూర్మనాథపురం గ్రామానికి నూతనంగా నిర్మించిన రోడ్డును శనివారం ప్రారంభించారు. గత టీడీపీ ప్రభుత్వ హయంలో శిలాఫలాలకు వేసి వదిలేసిన ఈ రహదారిని వైఎస్సార్ ప్రభుత్వం నిధులు మంజూరు చేసి నిర్మాణం పూర్తి చేసిందన్నారు. పోలాకి జెడ్పీటీసీ సభ్యుడు ధర్మాన కృష్ణచైతన్య, మాజీ జెడ్పీటీసీ ధర్మాన పద్మప్రియ, వైఎస్సార్‌సీపీ మండల కమిటీ అధ్యక్షుడు వరుదు వంశీకృష్ణ, పార్టీ మహిళా కమిటీ జిల్లా అధ్యక్షురాలు చింతాడ మంజు, వైస్ ఎంపీపీ గుణుపురం రామారావు, సర్పంచ్ సాదు సతీష్, బాడాన కృష్ణారావు, పీఏసీఎస్ చైర్మన్ గెల్లంకి వెంకటరావు, పార్టీ నాయకులు సంపతిరావు రాఘవరావు, దవళ రమేష్ కుమార్, యాళ్ల శ్యామసుందరరావు, శ్రవణ్, పొన్నాన మోహన్‌రావు, పంచాయతీరాజ్ ఏఈ కోదండరావు, ఎంపీడీఓ రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

వ్యాసులపేటలో మేలుకొలుపు



నగర సంకీర్తనలో పాల్గొన్న భక్తులు

సరుబుజ్జిలి: మండలంలోని మూలసవళాపురం పంచాయతీ పరిధిలోని వ్యాసులపేటలో ధనుర్మాస మాసం పురస్కరించుకుని శనివారం నగరసంకీర్తన చేపట్టారు. భక్తిగేయాలు ఆలపించారు. పలువురు రామ భక్తులు పాల్గొన్నారు.

చురుగ్గా రోడ్డు నిర్మాణ పనులు



గ్రావెల్ పనులు నిర్వహిస్తున్న దృశ్యం

నరసన్నపేట: స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగా నరసన్న చెరువు గట్టుపై సీసీ రోడ్డు నిర్మాణ పనులను వైఎస్సార్‌సీపీ నాయకులు పాగోటి రాజారావు ఆధ్వర్యంలో చేపడుతున్నారు. ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ కృషితో రోడ్డు పనులకు నిధులు మంజూరయ్యాయని రాజారావు తెలిపారు. రూ.20 లక్షలతో రోడ్డు పనులు చేపడుతున్నట్లు వివరించారు. ఎమ్మెల్యే నిధులు రూ.10 లక్షలు, ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులు రూ.5 లక్షలు, మండల పరిషత్ నిధులు రూ.5 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. సంక్రాంతిలోగా పనులు పూర్తిచేస్తామన్నారు. ఈ రోడ్డు పూర్తయితే ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి ఎన్‌హెచ్–16కి వెళ్లేందుకు వీలవుతుందన్నారు.

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలోనే శిష్టకరణాలకు మేలు



మాట్లాడుతున్న సదాశివుని కృష్ణ

నరసన్నపేట: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాల ద్వారా శిష్టకరణాలకు గడిచిన నాలుగున్నరేళ్లలో ఎంతో మేలు జరిగిందని శిష్టకరణ కార్పొరేషన్ డైరెక్టర్ సదాశివుని కృష్ణ అన్నారు. నరసన్నపేటలోని శిష్టకరణ సంఘంలోని వైఎస్సార్‌సీపీ అభిమానులతో శనివారం సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలో 810 శిష్టకరణ కుటుంబాలున్నాయని, వివిధ సంక్షేమ పథకాల ద్వారా ఈ నాలుగున్నరేళ్లలో రూ.50 కోట్ల వరకు ప్రయోజనం కలిగిందన్నారు. గతంలో ఏ ప్రభుత్వ హయాంలోనూ ఈ విధంగా ప్రయోజనం పొందలేదని గుర్తుచేశారు. ప్రతిఒక్కరూ ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్‌కు అండగా ఉండాలన్నారు. సంఘ ప్రతినిధులు ఎస్.ప్రభాకరరావు, ఆర్.శ్రీధర్(బుజ్జి), అంప్లాం వసంత కుమార్ తదితరులు పాల్గొన్నారు.

దుస్తులు, నిత్యావసరాల పంపిణీ



పారిశుద్ధ్య కార్మికులకు సరుకులు పంపిణీ చేస్తున్న సర్పంచ్, తదితరులు

నరసన్నపేట: స్థానిక పంచాయతీ నిధులతో 150 మంది పారిశుద్ధ్య కార్మికులకు సంక్రాంతి పురస్కరించుకుని దుస్తులు, నిత్యావసర సరుకులు శనివారం పంపిణీ చేశారు. నూతన వస్త్రాలు, చెప్పులు, సబ్బులు, కొబ్బరి నూనె, వంట నూనెతోపాటు ఇతర వంట సరుకులు సర్పంచ్ బూరల్లి శంకర్ అందజేశారు. పంచాయతీ ఈఓ చిన్నారావు, ఉప సర్పంచ్ ఎస్.కృష్ణబాబు, వార్డు సభ్యులు కేసీహెచ్‌బీ గుప్త, పి.కృష్ణప్రసాద్, ఆర్.శ్రీధర్, బీఎల్ శర్మ, ఎంపీటీసీ సభ్యుడు డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

పెరటికోళ్ల పెంపకంతో అదనపు ఆదాయం

జలుమూరు: పెరటికోళ్ల పెంపకంతో అదనపు ఆదాయం పొందవచ్చని ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. డీఆర్‌డీఏ ద్వారా వచ్చిన కోళ్లను స్వయంశక్తి సంఘాల సభ్యులకు శనివారం పంపిణీ చేశారు. స్వయం శక్తి సంఘాల ద్వారా వచ్చిన రుణాలను వినియోగించుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. ఎంపీపీ వాన గోపి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు కనుసు సీతారాం, వైస్ ఎంపీపీలు తంగి మురళీకృష్ణ, డోల నాగరత్నం, మండల సలహాదారుడు పైడి విఠలరావు, స్థానిక నాయకులు ఎం.దామోదరరావు, ఇప్పిలి బాలకృష్ణ, కె.వరప్రసాద్ తదితరులు ఉన్నారు.



కోళ్లు యూనిట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

ఆక్రమణ తొలగింపు



నిర్మాణ పనులను తొలగిస్తున్న దృశ్యం

నరసన్నపేట: స్థానిక సాయినగర్ వద్ద ఉన్న ప్రభుత్వ స్థలంలో అక్రమంగా నిర్మాణం తలపెట్టిన ఆక్రమణదారుడు చర్యలను అధికారులు శనివారం అడ్డుకున్నారు. విలువైన స్థలం కాజేసి ఫిల్లర్లు వేసి భవనం నిర్మాణానికి బొరిగివలసకు చెందిన ఓ వ్యక్తి ప్రయత్నాలు చేస్తున్నట్లు అధికారులకు ఫిర్యాదు అందింది. నరసన్నపేట ఈఓ చిన్నారావు ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బంది వెంటనే స్పందించి.. నిర్మాణ పనులను అడ్డుకుని తొలగించారు. గతంలో కూడా ఇలానే ఆక్రమణదారుడు పనులు చేపట్టగా అధికారులు అడ్డుకున్నారు. మరోసారి పనులు చేపడితే క్రిమినల్ కేసులు పెడతామని ఈఓ చిన్నారావు హెచ్చరించారు.

చట్టాలపై అవగాహన అవసరం

ఆమదాలవలస: చట్టాలపై ప్రతిఒక్కరూ అవగాహన ఉండాలని, నేరాల నివారణకు కృషిచేయాలని ఆమదాలవలస జుడిషియల్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జి ఎస్.మణి సూచించారు. ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధి రెండో వార్డు కృష్ణాపురం సచివాలయం ఆవరణలో శనివారం న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు.

మహిళా చట్టాలు, బాల్యవివాహాలు, గృహ హింస తదితర చట్టాలపై అవగాహన కల్పించారు. ఆమదాలవలస బార్ అసోసియేషన్ అధ్యక్షురాలు కె.వి జయజలక్ష్మిభాయి, సీనియర్ న్యాయవాదులు పి.వి.నరసింహులు, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ ఎస్.గోవిందరావు, న్యాయవాదులు కె.త్రినాథరావు, టి.అన్నంనాయుడు, హెచ్.అచ్చెన్నాయుడు, కె.మార్కెండేయులు, కె.దామోదరరావు పాల్గొన్నారు.

కొత్తూరు: బాల్య వివాహాలు చట్టం ప్రకారం నేరమని స్థానిక ఎస్‌ఐ ఏంఏ ఆహమ్మద్ అన్నారు. స్థానిక జూనియర్ సివిల్ జడ్జి ఎస్.మణి ఆదేశాల మేరకు స్థానిక ప్రైవేట్ పాఠశాలలో శనివారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. కోర్టు సూపరెంటెండెంట్ టి.నూకరాజు, ఏజీపీ రాడ రాజు, న్యాయవాదులు జి.ఫల్గుణ, ఎ.ధర్మారావు, ప్రసాద్, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

రైస్ మిల్లులపై చర్యలు తీసుకోవాలి

పాతపట్నం: మండలంలో ధాన్యం కొనుగోలు చేయడానికి రైస్ మిల్లుల యజమానులు రైతులకు ఇబ్బంది పెడుతున్నారని, ఈ విషయాన్ని అధికారులకు తెలియజేసినా పట్టించుకోవడంలేదని పలువురు ఎంపీటీసీలు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ దొర సావిత్రమ్మ అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఆర్‌బీకేల ద్వారా ధాన్యం కొనుగోలు చేపతున్నా.. రైస్ మిల్లర్లు పట్టించుకోవడం లేదని సభ్యులు ఆరోపించారు. ఏఓ రవికుమార్ మాట్లాడుతూ రైతులు తమ పంటను ఈ క్రాప్ చేసుకుంటే ఎటువంటి ఇబ్బందులు ఉండవని, రైస్ మిల్లర్లు ఇబ్బంది పెడితే తన దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రతీ రైస్ మిల్లు వద్ద కస్టోడియల్ అధికారిని ప్రభుత్వం నియమించిందన్నారు. జగనన్న ఇళ్ల నిర్మాణాలు, ఇంటింటికీ కుళాయిలు, ఉపాధి పనులపై ఆయా శాఖల అధికారులు వివరించారు. మత్స్య, ఎస్‌ఈబీ, నీటిపారుదల, సాంఘిక సంక్షేమ, చేనేత, జౌళి శాఖ అధికారులు సమావేశానికి గైర్హాజరయ్యారని, దీనిపై నివేదికను కలెక్టర్‌కు అందజేస్తామని ఎంపీడీఓ జయంత్ ప్రసాద్ తెలిపారు. సమావేశంలో హౌసింగ్ ఇన్‌చార్జి ఏఈ రమేష్, ఆర్‌డబ్ల్యూఈఎస్ జేఈ కల్యాణ్ రామ్, వైస్ ఎంపీపీ ఎస్ ప్రదీప్, సూపరింటెండెంట్ రాజేశ్వరరావు, వివిధ శాఖాధికారులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జెడ్పీటీసీ సభ్యురాలు ఉషారాణి

వివేకానందుడు ఆదర్శప్రాయుడు

సరుబుజ్జిలి: స్వామీ వివేకానందుడు చూపించిన మార్గంలో యువత పయనించాలని రొట్టవలస జెడ్పీ హైస్కూల్ హెచ్‌ఎం కె.రామకృష్ణారావు తెలిపారు. శారదా సేవా సమితి వారు నిర్వహించిన జాతీయ యువజనోత్సవాలను రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో పాఠశాలలో శనివారం నిర్వహించారు. వివేకానందుని చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. విద్యార్థులకు వివేకానందుని సాహిత్యాన్ని బహూకరించారు. సేవా సమితి అధ్యక్షుడు మందపల్లి రామకృష్ణారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

ఆయుష్మాన్ భారత్ కార్డుల పంపిణీ



ఆయుష్మాన్ భారత్ కార్డులను పంపిణీ చేస్తున్న అధికారులు

ఆమదాలవలస రూరల్: మండలంలో నెల్లిపర్తి గ్రామంలో సర్పంచ్ మానుకొండ రాజేశ్వరి అధ్యక్షతన వికసిత భారత్ సంకల్ప యాత్ర శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విడుదల చేసిన ఆరోగ్యశ్రీ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. పంచ సూత్రాలు పాటిస్తున్న మహిళా సంఘాలకు నేషనల్ రూరల్ డెవలప్‌మెంట్ ద్వారా వడ్డీ రాయితీ, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు పెట్టడానికి బ్యాంక్ గ్యారెంటీ ఉన్న వారికి 35 శాతం సబ్సిడీతో కొనగోలుకు ప్రోత్సహిస్తున్నట్లు వివరించారు. ఎంపీడీఓ ఎస్.వాసుదేవరావు, ఈఓపీఆర్డీ గోవిందరావు, ఏపీఎం పైడి కూర్మారావు, బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పేడాడ సూరపునాయుడు, మండల ఇన్‌చార్జ్ చింతాడ అప్పారావు, వెలుగు కో ఆర్డినేటర్లు సుభద్ర, రమణ, చంద్రరావు, సచివాలయ, వైద్య సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

తప్పులు సవరించుకోవాలి

బూర్జ: భూముల రీ సర్వేలో ఫేజ్ 1, ఫేజ్ 11 జరిగిన గ్రామాల్లో తప్పు, ఒప్పులు ఉంటే సవరించుకోవాలని తహసీల్దార్ ఎస్.రమణారావు అన్నారు. మండలంలోని కొరగాం, బొరగవలస, వాంద్ర, పి.రామన్నపేట, సుంకరాడ, టీఆర్ రాజుపేట, మహాజనవారిపేట, ఏబీసీ పేట, డొంకలపర్త, తుడ్డలి, జీజీవీ పురం, మామిడివలస, కొల్లివలస గ్రామాల్లో శనివారం వేర్వేరుగా గ్రామ సభలు నిర్వహించారు. సమస్యలుంటే తెలియజేయాలన్నారు. సర్వేయర్లు, వీఆర్వోలు పాల్గొన్నారు.

భూసర్వేతో మేలు

హిరమండలం: సమగ్ర భూ సర్వేను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ బి.మురళీమోహన్ సూచించారు. మండలంలోని సత్య జగన్నాథపురం, అంబావల్లి రెవెన్యూ పరిధిలో భూముల రీసర్వే ప్రక్రియపై శనివారం గ్రామసభ నిర్వహించారు. మొత్తం 280 ఎకరాలను సర్వే చేస్తున్నట్లు తెలిపారు. పట్టాదారు పాసుపుస్తకాల్లో తప్పులుదొర్లినా, ఫొటోలు మారిపోయినా సరిచేసుకోవచ్చన్నారు. డిప్యూటీ తహసీల్దార్ వెంకటరమణ, రీ సర్వే డీటీ రామారావు, ఆర్‌ఐ ఈశ్వరరావు, వీఆర్వో ఈశ్వరరావు పాల్గొన్నారు.

కుప్పిలికి ప్రశంసాపత్రం



ప్రశంసాపత్రం అందుకుంటున్న కవి కె.వి.రాజారావు

ఆమదాలవలస: రాజమహేంద్రవరంలో శుక్రవారం జరిగిన అంతర్జాతీయ తెలుగు మహాసభల వేదికపై ఆమదాలవలసకు చెందిన కవి కుప్పిలి వెంకటరాజారావు తమ కవిత వినిపించారు. ×వెలిగించుమా దీపకళిక్ష అనే కవితను వినిపించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు సత్కరించి, ప్రశంసాపత్రాన్ని అందించినట్లు కుప్పిలి తెలిపారు.

